

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 09 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 10, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ఆదాయం తక్కువ.. ఆస్తులు ఎక్కువ !





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



**వ్యాపారస్తుల ఆస్తులపై నిఘా వేయలేని ప్రభుత్వ యంత్రాంగాలు**

**కోట్ల సంపాదనకు పరిగెడుతున్న వ్యాపారస్తులు**

**ఏం చేసినా పైస సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు**

**కొంతమంది ప్రభుత్వ అధికారులు ఉద్యోగ ధర్మం కోసమే జీవిస్తున్నారు**

**విలాసవంతమైన ఆస్తులు ఎలా సంపాదిస్తున్నారో అధికారులకే తెలియాలి**

**ఆదాయం చిన్నదైనా లెక్కలేనంత ఆస్తులను ఎలా పెంచుకుంటున్నారు**

**వ్యవస్థల కండ్లుగప్పి వ్యాపారం చేయడమే ఉద్యోగ ధర్మమా**

**ప్రభుత్వ ఆస్తులను సైడ్ మళ్లిస్తున్నారు**

**కలిసిరాని కాలాన్ని కూడా సంపాదన కోసం అనువుగా మలుచుకుంటున్నారు**

**ప్రభుత్వ వ్యవస్థలలో పేరుకుపోయిన కఠోరమైన సమస్యల పరిష్కారం కోసం యుద్ధం చేస్తున్న అధికారులను అభినందించాలి**

**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

సమాజ రక్షణకు మూలాధారం నిజాయితీ అని డాక్టర్ బరిగెల శివ అన్నారు.ఎంతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకున్న అధికారులు సాదారన ప్రజల జీవనమనగడను అభివృద్ధి చేయడం మానేసి ఆదాయం పైబడి ఆస్తులు సంపాదించుకోవడం వృత్తిగా పెట్టుకున్నట్లుగా చాలా వ్యవస్థలలోని అధికారులను వాళ్లు నిర్వహిస్తున్న విధులను గమనిస్తుంటే తెలిసిపోతుందన్నారు.అధికారాన్ని పణంగా పెట్టాల్సింది వృత్తి ధర్మానికి గాని పైస సంపాదన ధర్మానికి కాదని గుర్తు చేశారు.తెలుగు రాష్ట్రాల్లో కాంట్రాక్టర్ల హవా విచ్చలవిడి దోపిడీకి దారితీస్తుందని దానిని అరికట్టడంలో గాని దాన్ని కట్టడి చేయడంలో గాని ప్రభుత్వాలు ప్రభుత్వ యంత్రాంగాలు ఏమాత్రం ఆసక్తి చూపలేకపోతున్నాయన్నారు.నిజాయితీకి నిలువుటద్దంలా నిలుస్తున్నాయని భావిస్తున్న ఒకటి రెండు ప్రభుత్వ శాఖలు కూడా పూర్తిగా దారి తప్పిపోతున్నాయని దానికి ప్రధాన కారణం ఆయా ప్రభుత్వ వ్యవస్థలలో ఏర్పడిన పెనుమార్పులేనని గుర్తు చేశారు.ఎక్కువ శాతం ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రభుత్వం నుండి వస్తున్న ఆదాయాన్ని వివిధ రూపాల్లో దారిమళ్లిస్తూ సంపాదనకు పాల్పడుతున్నారని దానివల్ల సాధారణంగా నడవాల్సిన ప్రభుత్వ యంత్రాంగాలు అత్యంత వ్యయంతో కొనసాగుతూ

- మిగతా 2లో..




# సెలవులే.. సెలవులు

## 2026 సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**తెలంగాణ 2025 సంవత్సరంలో X సాధారణ, ఐచ్ఛిక, వేతనంతో కూడిన సెలవులపై రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు (జీవో నంబరు 1715) జారీ చేసింది. 27 రోజులను సాధారణ సెలవులుగా ప్రకటించింది. మరో 26 రోజులను ఐచ్ఛిక సెలవులుగా ప్రకటించింది.**

- (హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

2

# తెలంగాణ సంపాదన అణగారిన వర్గాలదే

**తెలంగాణ రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది**

**ప్రపంచ స్థాయిలో ఆశించే వనరులు తెలంగాణలో కలవు**

**తెలంగాణ సిరిసంపదలను కాపాడుకుందాం**

**తెలంగాణలో అభివృద్ధి పొలాలను సాధించడం కోసం అట్టడుగు స్థాయి నుండి కష్టపడుతున్నాం**

**తెలంగాణ గ్లోబల్ రైసింగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

2



# ఉద్యమమే ఊపిరి గ్రామఅభివృద్ధే నా ప్రాణం

**నేను చదువుకున్న ఉన్నత విద్య సాక్షిగా గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటాను**

**క్రమశిక్షణతో కూడిన అభివృద్ధి జరిగి తీరాల్సిఉంది**

**ఐనవోలు గ్రామం అంటేనే ఆదర్శానికి నిలయం**

**గ్రామ ప్రజలారా సర్పంచ్ అభ్యర్థిగా నన్ను బలపరిచి గెలిపించండి**

**గ్రామ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం దక్కింది**

**గ్రామస్తులు కోరుకున్న అభివృద్ధిని నిరూపించి తీరుతా**

**ఐనవోలు గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘువంశీ గౌడ్**

2





2

# అనుమానంతో ప్రియురాలిని కత్తితో పొడిచి చంపిన ప్రియుడు

**నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో దారుణం**

**టీస్టాల్‌కు వచ్చే యువకుడితో చనువుగా ఉంటోందని అనుమానం**

**హత్యకు దారి తీసిన ఇరువురి మధ్య వాగ్వాదం**

# సెలవులే.. సెలవులు

**2026 సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం**

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)




తెలంగాణ 2025 సంవత్సరంలో x సాధారణ, ఐచ్ఛిక, వేతనంతో కూడిన సెలవులపై రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు (జీవో నంబరు 1715) జారీ చేసింది. 27 రోజులను సాధారణ సెలవులుగా ప్రకటించింది. మరో 26 రోజులను ఐచ్ఛిక సెలవులుగా ప్రకటించింది.

**ఇంతగానా.. సెలవులు**

జనవరి 14న బుధవారం భోగి, వెంటనే 15 జనవరి గురువారం సంక్రాంతి/పొంగల్.. 26 జనవరి సోమవారం గణతంత్ర దినోత్సవం.. ఫిబ్రవరిలో 15న ఆదివారం మహాశివరాత్రి.. మార్చి 3న మంగళవారం రంగుల పండుగ హెూలీ, 19 మార్చి గురువారం ఉగాది, 21 మార్చి శనివారం రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్), 22 మార్చి ఆదివారం రంజాన్ తరువాతి రోజు, అలాగే 27 మార్చి శుక్రవారం శ్రీరామ నవమి.. ఏప్రిల్‌న శుక్రవారం గుడ్ ఫ్రైడే, 5 ఏప్రిల్ ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14 ఏప్రిల్ మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి.. 27 మే బుధవారం బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా).. 26 జూన్ శుక్రవారం మొహర్రం (ఇమామ్ హుస్సేన్ షహాదత్ – 10వ రోజు)..10 ఆగస్టు సోమవారం బోనాలు, 15 ఆగస్టు శనివారం స్వాతంత్ర్య దినోత్సవం, 26 ఆగస్టు బుధవారం ఈద్ మిలాద్–ఉన్–నబీ.. 4 సెప్టెంబర్ శుక్రవారం శ్రీకృష్ణ అష్టమి, 14 సెప్టెంబర్ సోమవారం వినాయక చవితి.. 2 అక్టోబర్ శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి, 18 అక్టోబర్ ఆదివారం సద్దుల బతుకమ్మ, 20 అక్టోబర్ మంగళవారం విజయదశమి, 21 అక్టోబర్ బుధవారం విజయదశమి తరువాతి రోజు..అలాగే.. 2026...8 నవంబర్ ఆదివారం దీపావళి, 24 నవంబర్ మంగళవారం కార్తీక పౌర్ణమి / గురు నానక్ జయంతి.. 25 డిసెంబర్ శుక్రవారం క్రిస్మస్, 26 డిసెంబర్ శనివారం క్రిస్మస్ తరువాతి రోజు (బాక్సింగ్ డే)గా ప్రకటించింది. ఐచ్ఛిక సెలవులు (ఆప్షనల్ హాలిడేస్)గా.. 1 జనవరి గురువారం నూతన సంవత్సరం, 3 జనవరి శనివారం హజ్రత్ అలీ జన్మదినం, 16 జనవరి శుక్రవారం కనుమ, 17 జనవరి శనివారం షాబ్–ఎ–మెరాజ్, 23 జనవరి శుక్రవారం శ్రీపంచమి, 4 ఫిబ్రవరి బుధవారం షాబ్–ఎ–బరాత్.. ఇలా మొత్తం 26 ఉన్నాయి. అయితే.. వీటిల్లో ఉద్యోగులు తమ ఇష్టప్రకారం గరిష్టంగా 5 రోజులు మాత్రమే తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు సాధారణ సెలవులు గాక అయిదు ఐచ్ఛిక సెలవులను ఉన్నతాధికారుల అనుమతితో పొందవచ్చని ప్రభుత్వం పేర్కొంది. పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజాపనుల శాఖలకు విడిగా ఉత్తర్వులు జారీ చేస్తామని జీవోలో స్పష్టం చేసింది.

# ఆదాయం తక్కువ ఆస్తులు ఎక్కువ

మొదటి పేజీ తరువాయి

ఆదాయ భారాన్ని ప్రభుత్వంపై నెట్టివేస్తూ వ్యవస్థల అభివృద్ధి అనే పదాలను చాలా చోట్ల వాడుతున్నారని తీవ్రంగా మందలించారు.సంవత్సరాల తరబడి ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగస్తుల ఆస్తుల కన్నా సంవత్సర కాలం పాటు కాంట్రాక్టర్లుగా పనిచేస్తున్న బిల్డర్ల ఆస్తులు కోట్లకు పరిగెడుతున్నాయని టెండర్ల రూపంలో దారిమలతున్న ధనం వల్ల కాంట్రాక్టర్లు టెండర్ల పనులలో నాణ్యత తగ్గిస్తున్నారని దానివల్ల టెండర్ల లోని పనితనం పూర్తిగా నిరాశను మిగిలిస్తుందన్నారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించబడుతుండగా విద్యార్థులు మేధావులు క్రమశిక్షణ గలిగిన సమాజ సేవకులు మాత్రమే ప్రజలపై ఆధారపడి ముందుకు సాగుతున్నారని పార్టీల బలబలాలు చూసుకొనే కోటాలలో ఎన్నికల్లో నిలుస్తున్న వ్యాపారస్తులు ఎక్కువ శాతం ఆదాయానికి మించిన ఆస్తుల సంపాదించుకున్న వాళ్లేనని నేటి సందర్భంగా గుర్తు చేశారు.ప్రభుత్వ ఉద్యోగులైన వ్యాపారస్తులైన స్థిరాస్తుల ఆదాయం కాలక్రమమైన పెరగాల్సి ఉంటుండగా కొంతమంది ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆస్తులు ఉన్నత స్థాయిలో లెక్కలేని స్థాయిలో పెరిగిపోతుండడం దానిని సమాజం ఏ విధంగా అర్థం చేసుకోవాలో గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేటి దినాల్లో కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకోవడం అనేది సునాయాసమైపోయిందని చెప్పారు.సమాజంలో గాని ప్రభుత్వ వ్యవస్థలో గాని వ్యాపారాలలో గాని అధికంగా ఆస్తులు సంపాదించుకోవాలనే దురాలోచన కలిగిన వాళ్లే ప్రభుత్వ ఆస్తులను దారిమల్లిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల గుండా ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారన్నారు.జై భీమ్ పత్రిక జై భీమ్ టీవీ యజమానిగా అవినీతి సామ్రాజ్యంపై అల్పెరుగని పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నామన్నారు.అంతేకాకుండా తన వంతు కర్తవ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కాంట్రాక్ట్ వ్యవస్థకు సంబంధించిన వ్యాపారవేత్తల అక్రమాస్తులపై మరో పోరాటాన్ని చేస్తున్నామన్నారు.క్లాస్ వన్ కాంట్రాక్టర్ లంతా ప్రభుత్వ పరిపాలనలలో ప్రధాన పాత్రలు పోషించినట్లయితే అట్టి కీలక పదవుల నాయకత్వాలను అదునుగా చేసుకొని వేల కోట్ల రూపాయల ఆస్తులకు పరిగెడుతున్నారని ప్రత్యక్షంగా విమర్శించారు.వ్యాపారవేత్తలు ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ఆస్తుల సంపాదన కోసం ప్రభుత్వ యంత్రాంగాలను పూర్తిగా శాసిస్తున్నారని గుర్తుకు చేశారు.కొంతమంది ప్రభుత్వాధికారులు వాళ్లు చేయుచున్న పనిలో అనుకున్న స్థాయి కన్నా ఎక్కువ శాతం నిజాయితీని ప్రదర్శిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నప్పటికీ అలాంటి అధికారులపై అవినీతి అక్రమార్కుల ముఠా ప్రత్యక్ష పరోక్ష దాడులతో పాటు మానసిక దాడులను పెంచుతుందన్నారు.విద్య వైద్యం ఉద్యోగం అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందకపోవడానికి తెలుగు రాష్ట్రాల్లో కాంట్రాక్టు వ్యవస్థలు బలపడడం వల్లనే పేదవాళ్లకు దక్కాల్సిన హక్కులు క్షణించిపోతున్నాయి అన్నారు.ప్రభుత్వ యంత్రాంగాలు సక్రమంగా కొనసాగక పోవడానికి ప్రధానంగా తెలియజేయాల్సిన అంశాలలో భాగం ఏదైనా ఉందంటే అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు, అధికారులు, శక్తులుగా,సమూహాలుగా మారిపోయి ప్రభుత్వ వ్యవస్థలను ఆధిపత్యం పేరున అత్యధికంగా దోచుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఏ ప్రభుత్వ వ్యవస్థలో చూసిన ఒకరిని మించి మరొకరు అధికారం అడ్డం పెట్టుకొని వీలైనంత మేరకు అక్రమాలకు పాల్పడుతున్నారే తప్ప అధికారానికి సహజ సిద్ధమైన ఉద్యోగాన్ని, ఉద్యోగ ధర్మాన్ని కొనసాగించే వాళ్ళు ఎంత మేరకు లభించగలరో నేటి తరంలో చూడగలమా అన్నారు.ప్రభుత్వ వ్యవస్థలలో ప్రభుత్వ సొమ్మును అధికారికంగా,అనధికారికంగా ఖర్చు చేస్తున్న అధికారులు ఎక్కువ శాతం దోపిడీకే పాల్పడుతున్నారు తప్ప నిజాయితీని కనపరచడం లేదన్నారు.అవినీతికి పాల్పడుతున్న అలాంటి దుబార అధికారులను కాపాడడం కోసం వ్యవస్థలోని పెద్ద శక్తులన్నీ ఏకమై వాళ్లకు సహకారం అందిస్తున్నారన్నారు.ప్రభుత్వ వ్యవస్థలలో ఎంతటి ఉత్తమమైన వ్యక్తులైన ఆయిమన్న అధికార పదవి దక్కగానే ఒక్కసారిగా వాళ్ల వ్యవహార శైలిలో విభిన్నమైన మార్పులు రేకెత్తుతున్నాయని చెప్పకనే చెప్పారు.అధికార యంత్రాంగాల్లో జరుగుతున్న అక్రమ అవినీతి నిలువు దోపిడిని నియంత్రించగలిగిన నాడే సమాజంలో నిరుపేద అనేవానిపై పన్నుల భారం పడకుండా ఉండగలదని ఆశాభావాన్ని వ్యక్తపరచారు.మొదటగా పేదల అభివృద్ధిని కోరుకునే వాళ్ళు ప్రభుత్వ వ్యవస్థల అక్రమ అవినీతిలను కట్టడి చేయగలిగితే సరిపోతుందన్నారు.ప్రభుత్వ సొమ్మును సంపన్న మార్గంలో పంచుకుతినే వ్యక్తులపై అధికార శక్తులపై ప్రత్యేక నిగా కొనసాగించబడాలన్నారు.అందరూ ఆదర్శవంతులే అన్నట్టుగా ఎవరికి వాళ్లే గొప్పల్లని చెప్పుకుంటూ పోతే ప్రభుత్వ ఆదాయం ఎందుకు దుబారాగా దోచుకోబడుతుందో దానికి ఎవరు బాధ్యులు ఎవరు సమాధానం చెప్పాలో గుర్తించండి అన్నారు.

# ఉద్యమమే ఊపిరి గ్రామఅభివృద్దే నా ప్రాణం

**నేను చదువుకున్న ఉన్నత విద్య సాక్షిగా**
**గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటాను**
**క్రమశిక్షణతో కూడిన అభివృద్ధి జరిగి తీరాల్సిఉంది**
**ఐనవోలు గ్రామం అంటేనే ఆదర్శానికి నిలయం**
**గ్రామ ప్రజలారా సర్పంచ్ అభ్యర్థిగా నన్ను బలపరిచి గెలిపించండి**
**గ్రామ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం దక్కింది**
**గ్రామస్తులు కోరుకున్న అభివృద్ధిని నిరూపించి తీరుతా**
**ఐనవోలు గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘువంశీ గౌడ్**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

రెండవ విడత గ్రామస్థాయి ఎన్నికలలో భాగంగా ఐనవోలు మండలంలోని ఐనవోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్న గడ్డం రాఘవంశీ గౌడ్ అను నన్ను గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకుంటున్నాను.తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని కొనసాగించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను చదవడంతోపాటు రాష్ట్ర ఆవిర్భావ ఏర్పాట్లలో భాగంగా ఉవ్వెత్తున కొనసాగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా నా స్థాయికి మించిన పోరాటాన్ని చేశానని గర్వంగా చెబుతున్నాను.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఏ రోజు రాజకీయ పదవుల కోసం ఆశపడని ఆరాటపడలేదని విద్యావంతుడైన నేను నేడు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులు పరిణామాల దృష్ట్యా ఆదర్శవంతమైన గ్రామంగా ఉన్న ఐనవోలు గ్రామాన్ని నా పుట్టినిల్లుగా భావిస్తూ గ్రామ అభివృద్ధి కోసం నా మేధాశక్తితో పాటు గ్రామ కుటుంబ సభ్యులైన మిమ్మల్ని అందరిని కలుపుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం మీ ముందుకు వస్తున్నాను. ఎందరికో రాజకీయ నాయకులకు రాజకీయ బిక్షపెట్టి వాళ్ళ వ్యక్తిగత అభివృద్ధికి పునాదులు వేసిన మీరు నిస్వార్థమైన సేవ చేయడం కోసం మన గ్రామానికి చెందిన విద్యార్థి మేధావిగా నాకు రాజకీయ భిక్షను ప్రసాదించాలని మిమ్ములందరిని వేడుకుంటున్నాను.పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలోనికి నడిపించడానికి సాయశక్తుల కృషి చేస్తానని ప్రమాణ పూర్వకంగా తెలుపుతున్నాను. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అనే భేదం లేకుండా గ్రామస్థాయి పనుల నిధులను సక్రమంగా ఉపయోగించుకోగలిగితే గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయగలమో చేసి నిరూపిస్తానని విశ్వాసంతో తెలియజేస్తున్నాను. గ్రామ ప్రజలారా మీ కుటుంబ సభ్యునిగా మీ కుటుంబబిడ్డగా నన్ను దీవించి గెలిపించినట్లయితే మీ రుణం తీర్చుకునే అవకాశాన్ని ఐదు సంవత్సరాలుగా మీ ముందుంటూ రాగద్వేషాలకు పోకుండా ఒళ్ళు వంచి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మనస్సాక్షిపై ప్రమాణం చేస్తున్నాను. ప్రలోభాలకు లొంగకుండా పైసలు నమ్మకుండా విద్యార్థి మేధావిగా నన్ను గెలిపించి గ్రామాన్ని మీకు మీరే ఉన్నత స్థాయిలో మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని మనస్పూర్తిగా వేడుకుంటున్నాను.

# తెలంగాణ సంపాదన అణగారిన వర్గాలదే

**తెలంగాణ రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది**
**ప్రపంచ స్థాయిలో ఆశించే వనరులు తెలంగాణలో కలవు**
**తెలంగాణ సిరిసంపదలను కాపాడుకుందాం**
**తెలంగాణలో అభివృద్ధి పాలాలను సాధించడం కోసం**
**అట్టడుగు స్థాయి నుండి కష్టపడుతున్నాం**
**తెలంగాణ గ్లోబల్ రైసింగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**



అణగారిన అట్టడుగు వర్గాల అభ్యున్నతి, తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను సాధించడంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 ముగింపు కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రతినిధుల సమక్షంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి గారు ఆవిష్కరించి ప్రజలకు అంకితమిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నీతి ఆయోగ్ వైస్–చైర్మన్ శ్రీ సుమన్ బెరీ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఆనంద్ గ్రూప్ సంస్థల చైర్మన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్ పర్సన్ శ్రీ ఆనంద్ మహీంద్రా గారు, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు , కాలిఫోర్నియా యూనివర్సిటీ ఎకనమిక్స్ ప్రొఫెసర్, కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక సలహాదారు ప్రొఫెసర్ కార్తీక్ మురళీధరన్ , ప్రముఖ ఆర్థిక వేత్త, కేంద్ర మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అర్వింద్ సుబ్రమణ్యం గారు, ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవి పాల్గొని ప్రసంగించారు. అడోబ్ చైర్మన్, సీఈవో శంతన్ నారాయణ , బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి శ్రీ టోనీ బ్లెయిర్ , రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్, ప్రముఖ ఆర్థిక వేత్త శ్రీ రఘురామ రాజన్ గారు, ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హెూల్డింగ్స్ వ్యవస్థాపకులు ప్రేమ్ వాట్సా సదస్సును ఉద్దేశించి విర్చువల్‌గా మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో రాష్ట్రాన్ని నిలపాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 దార్శనికతతో ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి గారిని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం సదస్సును ఉద్దేశించి ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములైన వారందరికీ 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల పక్షాన అభినందనలు తెలిపారు. “ఈ దార్శనిక పత్రం రూపకల్పన కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ , నీతి ఆయోగ్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 4 లక్షల మంది ఆన్‌లైన్‌లో తమ సూచనలు అందించారు. ఈ ప్రాంత మట్టికి ఒక గొప్ప చైతన్యం ఉంది. జల్, జమీన్, జంగల్ కోసం కొమురం భీమ్ ఆనాడు పోరాటం చేయగా, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పేదరిక నిర్మూలన కోసం, ఈ భూమి మీద ఆధిపత్యం చెలాయించాలనుకున్న వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయి. అలాంటి ఉద్యమాల స్ఫూర్తితో తెలంగాణ ఆకాంక్ష నెరవేరినప్పటికీ ఆశించినంత స్థాయిలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి జరగలేదు. అందుకే 4 కోట్ల ప్రజలకు సమాన అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు నిర్వహించే 2047 నాటికి బలమైన ఆర్థిక దేశంగా ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా ఆవిర్భవించాలని ప్రధానమంత్రి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగంగా తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా అవతరించాలని విజన్‌ను రూపొందించాం. తెలంగాణ విజన్ డాక్యుమెంట్ నాలుగు గోడల మధ్య తయారు చేసిన కాగితం కాదు. మేధావులు, ఆర్థిక నిపుణులనే కాకుండా మహిళలు, విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసిన ఈ డాక్యుమెంట్‌ను ఈరోజు ప్రజలకు అంకితం చేస్తున్నాం. పరిపాలనా పరమైన నిర్ణయం తీసుకునే ముందు పేదలకు నిత్యహాయులకు ఏ విధంగా సహాయ పడగలవో ఆలోచించి ప్రణాళికలు వేసుకోవాలని.. జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రి కావడానికి ముందు వారికి మహాత్మగాంధీ సూచించారు. అదే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కూడా విద్య,




నీటి పారుదల రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నాం. దేశంలోనే తెలంగాణ ఒక రోల్ మాడల్‌గా నిలబెట్టాలి. ఈరోజుల్లో పేదరికం కొందరికి ఎక్స్‌కర్షన్‌గా మారింది. చిన్నతనంలో అంటరానితనం, పేదరికాన్ని ప్రత్యక్షంగా చూసిన వాడిని. వాటిని సమూలంగా రూపుమాపాలని అనుకుంటున్నా. అత్యంత నిరుపేదలకు అభ్యున్నతి లక్ష్యంగా అందరినీ దృష్టిలో పెట్టుకుని ఈ విధాన పత్రం రూపొందించాం. ఒకవైపు వివక్ష రూపుమాపాలని చెబుతూ, కులాల వారిగా వేర్వేరు పాఠశాలలు నిర్మించాం. మన విద్యా విధానంలో నాణ్యత, నైపుణ్యత లేదు. అందుకనే వాటి స్థానంలో అందరికీ ఒకే చోట విద్యను అందించాలన్న లక్ష్యంతో 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. దేశంలో 140 కోట్ల జనాభా కలిగి ఉన్నప్పటికీ విశ్వక్రీడల్లో ఒక్ బంగారు పతకం సాధించలేకపోతున్నాం. ఇలాంటి అనుభవాల నేపథ్యంలోనే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. యువతలో నైపుణ్యత కొరవడుతోందని రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. విద్యపై పెట్టే ఖర్చు పెట్టుబడిగా చూడాలి. మన పిల్లలు భవిష్యత్తులో దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములవుతారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యునికేషన్ నినాదంతో ముందుకు సాగుతున్నాం. పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నది మా ఆకాంక్ష. ఎంతో ఉదాత్తమైన లక్ష్యంతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను నెరవేర్చడంలో మీరంతా మద్దతుగా నిలవండి..” అని ముఖ్యమంత్రి గారు ముగించారు.



# ఇంటింటికీ అంబేద్కర్ ప్రచారం విద్యా, సామాజిక మరియు రాజకీయ చైతన్యాన్ని సృష్టించనివ్వండి - భంటే వరజ్యోతి

**బీదర్ జిల్లా (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :**

డిసెంబర్ 6, 2025న సాయంత్రం 6 గంటలకు అంబేద్కర్ సర్కిల్‌లో(డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి దినోత్సవం 2025 డిసెంబర్ 6 నుండి ఏప్రిల్ 14, 2026న డాక్టర్ అంబేద్కర్ జయంతి వరకు)పూజనీయులైన భంటే వరజ్యోతి ఇంటింటికీ అంబేద్కర్ ప్రచారాన్ని ప్రారంభించి, బుద్ధ భారతదేశం నేడు సంపన్న భారతదేశం అని, ద్వేషం, కపటత్వం మరియు అశాస్త్రీయత కారణంగా మనువాదులచే నాశనం చేయబడుతుందని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 2500 (రెండు వేల ఐదు వందల) సంవత్సరాల చరిత్రను అధ్యయనం చేసిన తర్వాత అంతరించిపోయిన బుద్ధ తత్వశాస్త్రం యొక్క గత వైభవాన్ని అధ్యయనం చేశారు, వారు దానిని రాజ్యాంగం ద్వారా తిరిగి తీసుకువచ్చారు. నేడు రాజ్యాంగం ద్వారా పేదలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, దోపిడీకి గురైన మహిళలు ఉపాధ్యాయులు, వైద్యులు, ఇంజనీర్లు, పైలట్లు, శాస్త్రవేత్తలు, శాసనసభ్యులు, మంత్రులు, ముఖ్య మంత్రులు, ప్రధానమంత్రులు మరియు అధ్యక్షులుగా మారుతున్నారు. దేశంలోని ప్రతి పురుషుడు మరియు స్త్రీ విద్యాపరంగా, మతపరంగా, సామాజికంగా మరియు రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నారు. దీనిని సహించని వారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు రాజ్యాంగం గురించి అవమానకరంగా మాట్లాడుతున్నారు. దీని గురించి అవగాహన కల్పించడానికి ఇంటింటికి అంబేద్కర్ ప్రచారం ఒక ప్రత్యేక చరిత్ర. ఆయన ప్రచారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇంటింటికి అంబేద్కర్ ప్రచార కన్వీనర్, బుద్ధ లైట్ ట్రస్ట్ అధ్యక్షుడు మహేష్ గోర్నాల్కర్ మాట్లాడుతూ, అంబేద్కర్ అంటే విద్య, మహిళా అభివృద్ధి, ఉపాధి, రిజర్వేషన్, సమానత్వం, బంధుత్వం, లౌకికవాదం, సోదరభావం, దేశభక్తి మరియు దేశ సర్వతోముఖాభివృద్ధి అని అన్నారు. బీదర్ జిల్లా అంతటా మహిళలు, యువత, పాఠశాల పిల్లలు మతపరమైన, సామాజిక, రాజకీయ, విద్యా, శాస్త్రీయ మరియు సాంస్కృతిక అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. విద్యావేత్త, ఆర్థికవేత్త, రాజకీయ శాస్త్రవేత్త, న్యాయవాది, జర్నలిస్టు, మహిళా విముక్తివాది, భారత రిజర్వ్ బ్యాంక్ వ్యవస్థాపకుడు, దేశభక్తుడు, రిజర్వేషన్ల పితామహుడు మరియు రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి గురించి పిల్లలలో అవగాహన కల్పించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ ప్రచారం పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు మరియు కార్యకర్తలు, రచయితలు, ఆలోచనాపరులు మరియు బుద్ధ బసవ అంబేద్కర్ అనుచరుల ఇళ్లలో జరుగుతుంది. హౌస్ టు హౌస్ అంబేద్కర్ ప్రచార అమలు కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కాశీనాథ్ చెల్వా మాట్లాడుతూ, యువత దుర్మార్గాలకు బలైపోతున్నారని, ఉపాధి లేకుండా ఇబ్బందుల్లో ఉన్నారని, స్వయం ఉపాధి, ఆరోగ్యం, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, గ్రామాల్లోని అంబేద్కర్ భవనాలను గ్రంథాలయాలుగా మార్చడానికి ఈ ప్రచారం బాధ్యత వహిస్తుందని అన్నారు. బుద్ధ బసవ అంబేద్కర్ అనుచరులు, అన్ని సంస్థలు ఈ ప్రచారానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఆయన అభ్యర్థించారు. హామీ పథకం జిల్లా అధ్యక్షుడు అమృతరావు ప్రముఖ చిమ్‌కోడ్ కార్యకర్తలు రమేష్ డాకులగి, అనిల్ కుమార్ బెల్దార, బాబూరావు పాశ్వాన్, దశరథ గురు, శ్రీపాతరావు డైన్, శివకుమార్ నీలేకట్టి, రమేష్ సాగర్, శరణు పూలే ప్రకాష్ రావణ, హర్షిత దండేకర్, అంబదాస గైక్వాడ్, లుంపే, గైక్‌వాడ్, ఉలాస్‌పి, ప్రదీప్ నటేకర్, సందీప్ కాంతే, సునీల్ సంగం, రమేష్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారని ప్రచార సమన్వయకర్త మహేష్ గోర్నాల్కర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.





# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు**



**హన్మకొండ, డిసెంబర్ 9 (జై భీమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోపాలూ లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మొదటి విడత మండలాలకు సంబంధించిన మూడో ర్యాండమైజేషన్ పూర్తి అనంతరం ఆయన కలెక్టర్ స్నేహ శబరీష్, వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. స్నేహ శబరీష్ మాట్లాడుతూ భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో డిసెంబర్ 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తయిందని, పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లను ఆర్వోలు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. అలాగే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, అవసరమైన పోలింగ్ సామగ్రిని ఆయా మండల కేంద్రాలకు చేరవేశామని తెలిపారు. పోలింగ్ రోజున ఈ మూడు మండలాలకు సెలవు దినం ప్రకటించామని, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు బ్యాలెట్ పేపర్లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించినట్లు వివరించారు. పోలింగ్ ఏర్పాట్లపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించినట్లు సమావేశంలో తెలిపారు. ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన ప్రతి వార్డు బ్యాలెట్ పేపర్‌ను పర్యవేక్షణాధికారులు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. పోలింగ్ సామగ్రి తరలింపుకు తగిన ఏర్పాట్లు ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పటిష్ట బ్యాండోబస్తు ఉండాలని ఆదేశించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ అనంతరం కౌంటింగ్‌ను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డీఆర్‌డీవో మేన శ్రీను, జెడ్పీ సీఈఓ రవి తదితర అధికారులు పాల్గొన్నారు.




# గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో వైన్ షాపులు బంద్

**మూడు విడతల్లో మద్యం నిషేధం**




**(హైదరాబాద్ జే భీమ్ న్యూస్)**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలపై అధికారులు కఠిన నిషేధం విధించారు. పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి ఉద్రిక్తతలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.

**మొదటి విడత: డిసెంబర్ 9 నుంచి నిషేధం**

డిసెంబర్ 11న జరగనున్న తొలి విడత ఎన్నికలకు సంబంధించి, డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు తొలి విడత ప్రాంతాల్లోని అన్ని మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,236 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది.

**రెండవ విడత: డిసెంబర్ 12-14**

డిసెంబర్ 14న జరిగే రెండవ విడత పోలింగ్ కోసం. డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 14 ఫలితాలు వచ్చేంత వరకు ఆయా గ్రామాల్లో మద్యం నిషేధం అమలు ఉంటుంది.

**మూడవ విడత: డిసెంబర్ 15-17**

మూడవ విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరుగుతాయి. దీంతో సంబంధించి, డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 17 ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ప్రాంతంలోని అన్ని వైన్ షాపులు, బార్లు పూర్తిగా మూసివేయాలని అధికారులు స్పష్టం చేశారు.

**బార్లు, రెస్టారెంట్ల మీద కూడా ఆంక్షలు..**

ఈ నిషేధం కేవలం వైన్ షాపులకే పరిమితం కాదు. బార్లు మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు ఈ నిషేధానికి లోబడి ఉంటాయని కలెక్టర్లు స్పష్టంగా తెలియజేశారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..**

ఎవరైనా దుకాణాలు దొంగచాటుగా మద్యం విక్రయించినా, లేదా నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఎన్నికల ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచినట్లు వెల్లడించారు.

**ఎన్నికలకు ఉత్సాహం..**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు, అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలతో గ్రామాల భవిష్యత్తు రూపుదిద్దుకోనుంది. పోలింగ్ జరిగిన రోజే సాయంత్రం ఫలితాలను ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# అనుమానంతో ప్రియురాలిని కత్తితో పొడిచి చంపిన ప్రియుడు

**నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో దారుణం**
**టీస్టాల్‌కు వచ్చే యువకుడితో చనువుగా ఉంటోందని అనుమానం**
**హత్యకు దారి తీసిన ఇరువురి మధ్య వాగ్వాదం**



**నిర్మల్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఒక యువకుడు, తన ప్రియురాలు మరొక వ్యక్తితో సన్నిహితంగా ఉంటోందనే అనుమానంతో ఆమెను కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. అనంతరం, నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు. ఈ ఘటన భైంసా పట్టణంలోని సంతోషీమాత ఆలయం సమీపంలో చోటుచేసుకుంది. అశ్విని (27) అనే మహిళ రెండేళ్ల క్రితం తన భర్త నుంచి విడాకులు తీసుకుంది. ఆ తరువాత, నగేశ్ అనే వ్యక్తితో ప్రేమలో పడి, అతనితో కలిసి భైంసాలో నివాసం ఉంటోంది. నగేశ్, అశ్వినికి టీ స్టాల్ ఏర్పాటు చేశాడు. అయితే, అశ్విని టీ స్టాల్‌కు తరుచూ వచ్చే ఒక వ్యక్తితో చనువుగా ఉంటోందని నగేశ్‌కు అనుమానం కలిగింది. ఈ విషయంపై అశ్విని, నగేశ్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశానికి లోనైన నగేశ్, అశ్వినిని కత్తితో పొడిచి హత్య చేశాడు. రక్తపు మడుగులో పడి ఉన్న అశ్వినిని, ఆమె పక్కనే కత్తితో నిలబడి ఉన్న నగేశ్‌ను చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

**విగ్రహం ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**






**హన్మకొండ, డిసెంబర్ 9 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్టించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై అధికారులతో కలిసి కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా “జయ జయహే తెలంగాణ” రాష్ట్ర గీతంతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. ప్రజలకు, అధికారులకు ప్రేరణగా నిలిచేలా, తెలంగాణ గౌరవం, సాంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిటిఓ శ్రీనివాస్ కుమార్‌తో పాటు అనేక జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్‌లో భారీ నాకబందీ : 173 వాహనాలు సీజ్




**వరంగల్, 9 డిసెంబర్ 2025(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తూ పోలీసులు సోమవారం సాయంత్రం విస్తృత స్థాయిలో నాకబందీ తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మొత్తం 57 కీలక ప్రాంతాల్లో చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 8,259 వాహనాలను పోలీసులు పరిశీలించారు. తనిఖీల్లో పత్రాలు లేని 173 వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 9 కార్లు, 158 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, 1 ట్రాక్టర్ ఉన్నాయి. అదేవిధంగా అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు 7 కేసులు నమోదు చేసి, రూ. 1.18 లక్షల విలువైన మద్యం, 3 లీటర్ల గూడంబా, అలాగే రూ. 1.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ పోలీసులు మరో 5 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఈ నాకబందీ కార్యక్రమంలో భాగంగా మడికొండ పోలీసులు భట్టుపల్లి గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మిస్సింగ్ కేసులో కనిపించకుండా పోయిన వ్యక్తిని గుర్తించి రికవర్ చేశారు. మొత్తం నాకబందీ తనిఖీలు శాంతి%-%భద్రతలను కాపాడేందుకు చేపట్టిన చర్యల్లో భాగమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

జై భీమ్ POWER OF PEOPLE

# తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం

**సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల కలెక్టరేట్ల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్‌గా ఆవిష్కరణ**




**(హైదరాబాద్ జే భీమ్ న్యూస్)**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025 జరుగుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఏర్పాటు చేసిన కార్యక్రమం నుంచి తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, ఇతర మంత్రివర్గ సహచరుల సమక్షంలో గ్లోబల్ సమ్మిట్ వేదికగా జరుపుకోవడం శుభ పరిణామమని ముఖ్యమంత్రి గారు అన్నారు. ప్రజలు గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు, దేశ పారిశ్రామిక వేత్తలకు ఈ సందర్భంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ప్రజల ఆలోచనలను, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రతినిత్యం తెలంగాణ తల్లిని స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ఒక బలమైన సంకల్పంతో నిర్ణయం తీసుకుని ఈ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టింది. యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారి ఆధ్వర్యంలో ఆనాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నేతృత్వంలోని ప్రభుత్వం 9 డిసెంబర్ 2009 న తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని ప్రకటన చేసిన మంచి రోజు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తూ తీసుకున్న ఆ నిర్ణయం ఈ ప్రాంత ప్రజలకు సంతోషాన్ని ఇవ్వడమే కాకుండా ఆత్మగౌరవాన్ని అందించాయి. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిసెంబర్ 9 కి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి 60 సంవత్సరాల ప్రజల బలమైన ఆకాంక్షను నెరవేర్చిన పర్వదినాన్ని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించి, ప్రతి ఏటా డిసెంబర్ 9 తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలను జరుపుకుంటున్నాం. గతేడాది రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయంలో ఆవిష్కరించుకుని ఒక స్ఫూర్తిని తీసుకొచ్చాం. ఈరోజు అన్ని జిల్లా కలెక్టరేట్లలో ఆవిష్కరించుకున్నాం. స్వరాష్ట్ర కల నిజమై, తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు నిటారుగా నిలబడి సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా రూపుదిద్దుకుంటున్నది.." అని అన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో 'లోకల్ అట్రాక్షన్'గా మెరిసిన మంత్రి కొండా సురేఖ

**ఇందిరమ్మ చీరలో ఎంట్రీతో అందరి దృష్టిని ఆకర్షించిన తెలంగాణ మంత్రి**





**హైద్రాబాద్, 9 డిసెంబర్ 2025( జై భీమ్ న్యూస్)**

'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రేక్షకులందరి దృష్టిని ఆకర్షించారు. ప్రత్యేకంగా ఇందిరమ్మ చీరలో సురేఖ ఇచ్చిన ఎంట్రీ... వేదికపై లోకల్ అట్రాక్షన్గా మారి అందరినీ ఆకట్టుకుంది. సమ్మిట్‌లోకి ఆమె చేరిన వెంటనే డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు సురేఖను ఆత్మీయంగా పలకరించి అభినందనలు తెలిపారు. అనంతరం సురేఖ, సీఎం ఏ. రేవంత్ రెడ్డితో కలిసి తెలంగాణ తల్లి విగ్రహం లాంఛింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన ప్రతిఒక్కరూ "సురేఖక్కా ఇందిరమ్మ చీర అద్భుతంగా ఉంది" అంటూ ప్రశంసలు కురిపించారు. తదుపరి, మంత్రి సురేఖ దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖలకు సంబంధించిన ప్యానెల్ డిస్కషన్లో పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సమ్మిట్ ముగిసిన తర్వాత వివిధ స్టాల్స్ పరిశీలించే సమయంలో సందర్శకులు, ప్రతినిధులు, అధికారులు అందరూ ఆమెతో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. సెల్ఫీలు తీసుకుంటూ చాలామంది ూ "సురేఖమ్మ ఇందిరమ్మ చీర అదుర్స్!" అంటూ ప్రేమగా మాటలాడటం విశేషం.

## శ్రీ భద్రకాళీ దేవస్థానానికి భక్తుల విరాళం.. వాల్ ఫ్యాన్ అందజేత



**వరంగల్, డిసెంబర్ 9, 2025(జై భీమ్ న్యూస్)**

పెగడపల్లి వాస్తవ్యులు శ్రీ పేరం వెంకటేశ్వర్లు-రజిత దంపతులు మరియు గడ్డం రాకేష్-సాయిశ్రీ దంపతులు శ్రీ భద్రకాళీ దేవస్థానానికి ఒక క్రాంప్టన్ కంపెనీ వాల్ ఫ్యాన్‌ను విరాళంగా అందించారు. దేవస్థాన ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, పాలడుగుల ఆంజనేయులు, మూగా శ్రీనివాసరావుల సమక్షంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి రామల సునీతకు ఈ ఫ్యాన్‌ను హస్తగతం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది కాంతికుమార్, హరినాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 8 మందికి జైలుశిక్ష 32 మందికి జరిమానా

**వరంగల్, 9 డిసెంబర్ 2025(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 40 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు మరియు ఏసీపీ టి . సత్యనారాయణ పర్యవేక్షణలో పట్టుబడిన వారిని గౌరవ మేజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ ఎదుట హాజరు పరచగా, విచారణ అనంతరం ఎనిమిది మందికి రెండు రోజుల జైలు శిక్ష విధించి హుజూరాబాద్ సబ్‌జైలుకు తరలించారు. ఈ శిక్ష పొందినవారు సౌరబ్ కుమార్ (బీహార్), కస్తూరి లెనిన్ (కరీమాబాద్, వరంగల్), నూనెటి చంద్రు (భూపాలపల్లి), సయ్యద్ హుస్సేన్ (కరీమాబాద్, వరంగల్), మొహ్మద్ రబ్బానీ (కొత్తవాడ, వరంగల్), అక్కినపల్లి అశోక్ (కరీంనగర్), కొయ్యడ భిక్షపతి (అర్వపల్లి, హనుమకొండ), సపవత్ రమేష్ (ఉప్పారపల్లి, వరంగల్). మిగతా 32 మందికి కోర్టు కలిపి రూ. 26,000/- జరిమానా విధించింది. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి రూ. 1,000/- జరిమానా విధించారు. డ్రంకెన్ డ్రైవింగ్‌ని అరికట్టేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని వరంగల్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.




## రక్తదానం అంటే ప్రాణదానం

**కే యూ ఎన్ఎస్సెస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ**



**వరంగల్, 9 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

"రక్తదానం అంటే ప్రాణదానం" అని కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ లా కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డా. ఎన్. సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో న్యాయ విద్యార్థులు, అధ్యాపకులు కలిపి మొత్తం 45 మంది రక్తదానం చేశారు. వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బృందం రక్త సేకరణ చేపట్టింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ ూ యూనివర్సిటీ పరిధిలో ఎన్ఎస్సెస్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించుతూ, స్థానిక స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు తన సేవా కార్యక్రమాలను విస్తరించిందని తెలిపారు. న్యాయ కళాశాల విద్యార్థులు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు సేకరించిన రక్తాన్ని తలసేమియా బాధితులు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన రోగులకు ఎలా అందజేస్తారో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమాన్ని న్యాయ విభాగ డీన్ ప్రొఫెసర్ ఇన్. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డా. సుదర్శన్ స్వయంగా రక్తదానం చేసి ప్రారంభించారు. అధ్యాపకులు చల్లా శ్రీనివాస్, టి. సుజాతతో పాటు అనేకమంది న్యాయ విద్యార్థులు ఉత్సాహంగా ముందుకొచ్చి స్వఛరేద రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు జ్యూస్, ప్రశంసపత్రాలను అందజేశారు. శిబిరం సమన్వయాన్ని లా కళాశాల యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. వై. ప్రభాకర్ నిర్వహించారు. కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు లా కళాశాలకు, ముఖ్యంగా ప్రిన్సిపాల్ డా. సుదర్శన్‌కు రెడ్ క్రాస్ ప్రతినిధులు ప్రత్యేక ప్రశంస పత్రం అందజేశారు.


## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్‌కు కేయూ జట్టు ఎంపిక



**హన్మకొండ, డిసెంబర్ 9 (జై భీమ్ న్యూస్)**

కాకినాడ జేఎన్‌టీయూలో డిసెంబర్ 10 నుంచి 14 వరకు జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ (పురుషుల) టోర్నమెంట్ లో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ప్రకటించారు. ఈ సందరరేగా ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, కేయూ వ్యాయమ కళాశాల నుంచి ఎం. లక్ష్మణ స్వామి (ఖమ్మం), జే. సాయి కిరణ్ (హన్మకొండ), యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి కే. సాయికుమార్, అశ్వరావుపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన ఆర్. వెంకటేశ్వర్ రావు, హన్మకొండ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి కే. ఉదయ కిరణ్, ములుగు ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన బి. శివకుమార్, జి. వసంతరావు జట్టులో స్థానం దక్కించుకున్నారు. అలాగే, మంచేరియాల్ సి.వి. రామన్ డిగ్రీ కాలేజీకి చెందిన ఎ. సంజీవ్ కుమార్, ఖమ్మం ఎస్.ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన టి. రామచరణ్ అంజి, ఆదిలాబాద్ బోథ్ టి.టి.డబ్ల్యూ.ఆర్.డి.సి నుంచి ఐ. భీమ్ రావు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన పి. ఆదినారాయణ, బొల్లికుంట వాగ్దేవి కాలేజీకి చెందిన పి. ప్రమోద్, వరంగల్ కిట్స్ కాలేజీ నుంచి బి. రోషణ్, మణుగూరు టి.టి.డబ్ల్యూ.ఆర్.డి.సి నుంచి టి. జశ్వంత్‌లిలి ఎంపికయ్యారు. జట్టుకు బొల్లికుంట వాగ్దేవి కాలేజీ వ్యాయామాధ్యాపకులు వి. రామాంజనేయులు కోచ్-కమ్-మేనేజర్‌గా వ్యవహరించనున్నారని ఆచార్య వెంకయ్య తెలిపారు.

## పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా, డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ విధులు అత్యంత కీలకమని, ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓలు) అత్యుత్తమ క్రమశిక్షణతో, నిబంధనలను కఠినంగా పాటిస్తూ విధుల్లో నిమగ్నం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మంగళవారం సంగెం, గీసుగొండ జెడ్పిహెచ్ఎస్‌లో రెండవ విడత ఎన్నికల సంబంధిత పీ.ఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, అధికారులు నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ూ పోలింగ్ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు అత్యంత క్రియాశీలకంగా ఉండాలని, నిర్దేశించిన సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఎన్నికల నియమాలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి, ఏ చిన్న తప్పిదానికీ అవకాశం లేకుండా పోలింగ్‌ను సాఫీగా నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్, ఎంపిడీఓలు, తహశీల్దార్లు, ఎంవోలు, మాస్టర్ ట్రైనర్లు, పీ.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్, 9డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

గ్రామ పంచాయితీ ఎన్నికలను ఎటువంటి అంతరాయం లేకుండా, పకడ్బందీ భద్రతా ఏర్పాట్లతో విజయవంతంగా నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరగనున్న పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటైన బందోబస్తు, పోలింగ్ రోజు భద్రతా చర్యలు, పోలింగ్ అనంతరం లెక్కింపు కేంద్రాల్లో చేపట్టాల్సిన విధానాలపై కమిషనర్ సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ ూ ప్రతి దశలో పోలీసులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించి గుంపులుగా తిరగకుండా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాలకు ఒక్క ప్రవేశ%-%నిష్క్రమ మార్గం ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ ముగిసిన వెంటనే కేంద్రంలో కొత్త వ్యక్తులను అనుమతించరాదని, అప్పటికే క్యూలో ఉన్నవారికే ఓటు హక్కు కల్పించాలని ఆయన తెలిపారు. పోలింగ్ పరిసరాల్లో ప్రచారం, అనవసర గుంపులు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, లెక్కింపు పూర్తై సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల విజయం అధికారికంగా ప్రకటించే వరకు కఠిన బందోబస్తు కొనసాగించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, కవిత, రాజమహేంద్ర నాయక్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు పాల్గొన్నారు.

# రిఫర్ కేసులపై సిబ్బంది తప్పనిసరిగా ఫాలోఅప్ చేయాలి





**డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**

**హసన్ పర్తి, 9 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని 9 ఆరోగ్య మహిళా క్లినిక్‌ల ద్వారా రిఫర్ చేసిన మహిళలకు సంబంధిత ఆరోగ్య సిబ్బంది తప్పనిసరిగా ఫాలోఅప్ సేవలు అందించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఆదేశించారు. మంగళవారం ఆయన సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి నిర్వహించిన మహిళా క్లినిక్‌ల రిపోర్టును సమీక్షించారు. అధికారులు వివరించిన ప్రకారం ం ఏప్రిల్ నుంచి ప్రతి మంగళవారం నిర్వహించిన 32 మహిళా ఆరోగ్య క్లినిక్‌లలో 1,602 మంది మహిళలకు స్క్రీనింగ్ నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స అందించినట్లు తెలిపారు. అందులో 52 మందిని మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేశారని పేర్కొన్నారు. రిఫర్ చేసిన వారిలో ముగ్గురు మహిళలు ఉన్నత చికిత్సకు వెళ్లకపోవడంతో, డిఎంహెచ్ఓ స్వయంగా వారికి ఫోన్ చేసి కారణాలు అడిగారు. "మాకు వీలు కాలేదు" అని వారు చెప్పగా, ఎఎన్ఎం/ఆశ వర్కర్లు ఫాలోఅప్ కోసం ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించగా, "రాలేదు" అని మహిళలు చెప్పడంతో ఆయా సిబ్బందిని డాక్టర్ అప్పయ్య మందలించారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ఇప్పటివరకు జిల్లాలో 13,315 మంది మహిళలను పరీక్షించాం. అవసరమైన వారికి తగిన చికిత్స అందించాం. 779 మందిని ఉన్నత సేవల కోసం రిఫర్ చేయగా, అందులో 646 మంది వెళ్లారు. ఫాలోఅప్ లోపాలు తక్షణమే సరిచేయాలి అని తెలిపారు. అలాగే 9 ఆరోగ్య మహిళా క్లినిక్‌లలో ఇప్పటివరకు 2,413 మంది మహిళలకు 17,058 రకాల ఇన్వెస్టిగేషన్లు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భజన్ లాల్, డాక్టర్ రవళిలు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో ప్రమాణాల పెంపుకు అధ్యాపకులు కృషి చేయాలి

**ప్రొఫెసర్ జి. శ్రీనివాస్**






**హన్మకొండ, 9 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉన్నత విద్యాశాఖ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఉన్నత విద్యలో అత్యున్నత ప్రమాణాలు అందించే దిశగా అధ్యాపకులు కృషి చేయాలని కాకతీయ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్, జనగామ ఏబీవీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ భవాని సూచించారు. రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు బృందం సభ్యులు మంగళవారం పింగిళి మహిళా కళాశాలలో అకాడమిక్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని విభాగాలను సందర్శించి 2022%--23, 2023--%24 విద్యా సంవత్సరాల భౌతిక రికార్డులు, విద్యార్థుల ఫలితాలు, స్టడీ ప్రాజెక్టులు, క్షేత్ర పర్యటన రచనలను క్షుణ?ంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత వివరాలను వెబ్ లింక్ ద్వారా ఉన్నత విద్య కమిషనరేట్‌కు సమర్పించారు. తర్వాత జరిగిన ఎగ్జిట్ మీట్ లో ఆడిట్ అధికారులు ప్రొఫెసర్ జి. శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్ భవాని అధ్యాపకులు విద్యార్థులకు బోధనాపరంగా అందించాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. బోధనా ప్రమాణాల అభివృద్ధికి అవసరమైన మార్పులు, విద్యార్థుల ప్రాజెక్టుల నాణ్యత, డాక్యుమెంటేషన్ వంటి అంశాలను వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి మహిళా కళాశాల అధ్యాపకులు నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్లు, వర్క్‌షాప్‌లు, వివిధ విద్యా కార్యక్రమాలు, విద్యార్థులు అధ్యాపకులు సాధించిన విజయాల నివేదికలను ఆడిట్ బృందానికి సమర్పించినట్టు తెలిపారు.

## మొదటి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది : జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**హన్మకొండ, 9 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల ప్రచారం మంగళవారం (డిసెంబర్ 9) సాయంత్రం 5 గంటలతో ముగియనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. పోలింగ్‌కు 44 గంటల ముందు నుంచే ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమల్లోకి వస్తుందని వెల్లడించారు. ఈ సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు ఉండకూడదని, ప్రజలు గుంపులుగా చేరరాదని హెచ్చరించారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ జరుగు రోజున అన్ని విభాగాల నోడల్ అధికారులు పటిష‘ పర్యవేక్షణ చేపట్టాలని, ఏవైనా ఎన్నికల ఉల్లంఘనలు చోటు చేసుకుంటే వెంటనే ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షపాత, పారదర్శక, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నియమాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు.

## చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి పూర్తి సహకారం : సీఎం రేవంత్ రెడ్డి

**హైద్రాబాద్, 9 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఆధునిక స్టూడియోలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయి సహకారం అందించనున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%--%2025 రెండో రోజు "సృజనాత్మక శతాబ్దం %--% వినోద రంగం భవిష్యత్తు" అనే అంశంపై జరిగిన చర్చల్లో సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం వారు ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజుతో పాటు టాలీవుడ్, బాలీవుడ్ రంగాలకు చెందిన ప్రముఖులు చిరంజీవి, రితేష్ దేశ్‌ముఖ్, సుభాష్ ఘాయ్, అల్లు అరవింద్, సురేష్ బాబు, జెనీలియా దేశ్‌ముఖ్, అక్కినేని అమల, అనిరుధ్ రాయ్ చౌదరి, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, జోయా అక్తర్, చుంకీ పాండే తదితరులు పాల్గొన్నారు. సినిమా పరిశ్రమ ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందనే నమ్మకాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. స్క్రిప్ట్‌తో రాష్ట్రానికి వచ్చే ప్రతి నిర్మాత కూడా సినిమా పూర్తిచేసుకుని వెళ్లేలా విధానాలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమకు సంబంధించిన 24 క్రాఫ్ట్స్‌లో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆధునిక శిక్షణ అందించే అవకాశం పరిశీలించాలని ఆయనే సూచించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిభకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు, సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**ములుగు కలెక్టర్ దివాకర్ టి.ఎస్**







**ములుగు, 9 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గోవిందరావుపేట, ఎస్.ఎస్. తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో మంగళవారం పూర్తి చేశారు. కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ర్యాండమైజేషన్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించారు. మండలాల వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందిని కంప్యూటరైజ్డ్ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. నామినేషన్ల ఉపసంహరణ తేదీన ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు పోలింగ్ అవసరం లేకపోవడంతో, ఆ గ్రామాలను ర్యాండమైజేషన్ ప్రక్రియ నుండి మినహాయించినట్లు అధికారులు తెలిపారు. పారదర్శకతను కాపాడేందుకు స్థానికేతర సిబ్బందిని ముఖ్యంగా ఎంపిక చేసినట్టు కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి విడతలో మొత్తం 379 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏవైనా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు 20 శాతం అదనపు సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచుతూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో విషాదం.. సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల మరణాలతో షాక్


**హైద్రాబాద్, 9 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



సంగారెడ్డి జిల్లా పలు ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన సీహెచ్ రాజు (36) మానసిక ఆందోళనకు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఎన్నికల ప్రచారంలో తనకు సరైన మద్దతు లేకపోవడం, తాను ఒంటరయ్యాననే భావనతో రాజు తీవ్ర నిరుత్సాహానికి గురై ఉన్నట్లు అతనితో ఉన్న స్వాములు తెలిపారు. ధైర్యం చెప్పినా ఆయన మనస్తాపం నుంచి బయటపడలేక, రాత్రివేళ అనూహ్యంగా ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇక మరోవైపు, శంకర్‌పల్లి మండలం మంచర్లగూడ గ్రామానికి చెందిన పల్లె లత (42), చౌటకూర్ మండలం చక్రియాల గ్రామానికి చెందిన కొత్తొల్ల పద్మారావు (50) అనే ఇద్దరు వార్డు మెంబర్ అభ్యర్థులు హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. వరుసగా మూడు మరణాలు సంభవించడంతో జిల్లాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## 2026 ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల తేదీల విడుదల : బోర్డు ప్రకటన

**హైదరాబాద్, 9 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



Rc.No: 152/B-2/2025 Date: 09-12-2025

BOARD OF SECONDARY EDUCATION, TELANGANA : HYDERABAD
SECONDARY SCHOOL CERTIFICATE PUBLIC EXAMINATIONS, MARCH-2026
TIME TABLE FOR ALL SSC, OSSC AND VOCATIONAL CANDIDATES
PRESS NOTE
Notification on Examination Dates

The SSC Public Examinations, March 2026 are scheduled as detailed below. All DEOs and Heads of Institutions are requested to ensure that the schedule is communicated to every Class X student and to take all necessary steps for the smooth conduct of the examinations.

| DATE & DAY | SUBJECT & PAPER WITH CODE | TIMINGS |
|---|---|---|
| 14-03-2026 Saturday | First Language -(Group-A) (01T&02T, 01A&02A, 01K&02K, 01U&02U, 01H & 02H and 01M&02M) | 9:30 AM to 12:30 PM |
| | First Language Part-I (Composite Course) 03T, 03U | 9:30 AM to 12:50 PM |
| | First Language Part-II(Composite Course) ( 04 S, 05 & 08H) | |
| 18-03-2026 Wednesday | Second Language (09H, 09T & 09U) | 9:30 AM to 12:30 PM |
| 23-03-2026 Monday | Third Language (English) ( 13E & 14E) | 9:30 AM to 12:30 PM |
| 28-03-2026 Saturday | Mathematics (15E&16E, 15T&16T, 15A&16A,15K&16K,15U&16U 15H&16H and 15M&16M) | 9:30 AM to 12:30 PM |
| 02-04-2026 Thursday | Science Part-I -Physical Science (19E, 19T, 19A, 19K, 19U,19H & 19M) | 9:30 AM to 11.00 AM |
| 07-04-2026 Tuesday | Science Part-II -Biological Science (20 E ,20 T,20 A ,20 K,20 U, 20 H,20 M) | 9:30 AM to 11.00 AM |
| 13-04-2026 Monday | Social Studies (21E&22E, 21T&22T, 21A&22A, 21K&22K, 21U&22U, 21H&22H and 21M&22M) | 9:30 AM to 12:30 PM |
| 15-04-2026 Wednesday | OSSC Main Language Paper-I (Sanskrit & Arabic) -(23 & 25) | 9:30 AM to 12:30 PM |
| | SSC Vocational Course (Theory) (31 to 93) | 9:30 AM to 11:30 AM |
| 16-04-2026 Thursday | OSSC Main Language Paper-II (Sanskrit & Arabic) (24 & 26) | 9:30 AM to 12:30 PM |

NOTE:
1. Part-B (Objective Paper) must be answered only in the permitted time : (i) last 30 minutes for all subjects except English and Science; (ii) last 15 minutes for Physical Science and Biological Science; (iii) along with Part-A for English.
2. All Academic Course subjects/papers shall be common to both SSC Academic Course candidates and OSSC Course candidates.
3. The SSC Public Examinations, March-2026, shall be conducted strictly in accordance with the above time-table, notwithstanding any declaration of Public Holiday or General Holiday by the Government in respect of any of the scheduled dates.
4. The performance of candidates who answer a wrong Question Paper or wrong combination will be cancelled. Candidates must ensure that they receive and answer only the correct and authorised Question Paper for which the Examination Fee has been paid and printed on Hall Ticket.
5. The performance of a candidate shall be cancelled if the candidate appears at any Examination Centre other than the Centre allotted by this office.

DIRECTOR

To
All Print /Electronic Media with a request to publish as a NEWS item .
All Heads of High Schools in the State
Copy to All DEOs /RJDSE ( Warangal /Hyderabad) in the State
Copy Submitted to the Principal Secretary Education for favour of info
Copy Submitted to the Director of School Education for favour of info.

తెలంగాణ సెకండరీ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు 2026 మార్చిలో జరగనున్న ఎస్ఎస్సి, ఓఎస్ఎస్సి, వొకేషనల్ పబ్లిక్ పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మేరకు బోర్డు డైరెక్టర్ ప్రెస్ నోట్ జారీ చేస్తూ, పరీక్షల తేదీలను రాష్ట్రంలోని అన్ని డిఈఓలు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16, 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయి. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్ గ్రూప్- ఎ, పార్ట్ -%×% మరియు పార్ట్ -%××% పరీక్షలు జరగగా, మార్చి 18న సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించబడుతుంది. మార్చి 23న తర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్, మార్చి 28న గణితం పేపర్లు జరుగుతాయి. ఏప్రిల్ 2న సైన్స్ పార్ట్ -%×% (ఫిజికల్ సైన్స్), ఏప్రిల్ 7న సైన్స్ పార్ట్ -%××% (బయాలజికల్ సైన్స్) పరీక్షలు ఉదయం 9:30 నుండి 11:00 గంటల వరకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 13న సోషియల్ స్టడీస్, ఏప్రిల్ 15న ఓ.ఎస్.ఎస.సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-%×%తో పాటు ఎస్.ఎస.సి వొకేషనల్ కోర్స్ థియరీ పరీక్షలు జరగనున్నాయి. చివరిగా ఏప్రిల్ 16న ఓ.ఎస్.ఎస.సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-%××% పరీక్షతో పరీక్షల షెడ్యూల్ ముగియనుంది. పరీక్షలకు సంబంధించిన ముఖ్య సూచనలు కూడా బోర్డు వెల్లడించింది. అందులో భాగంగా అన్ని పేపర్లలో పార్టు - బి (ఆబ్జెక్టివ్) ప్రశ్నలను చివరి 30 నిమిషాల్లో మాత్రమే రాయాలని, ఫిజికల్ మరియు బయాలజికల్ సైన్స్ పేపర్లలో ఈ సమయం కేవలం 15 నిమిషాలేనని స్పష్టం చేసింది. తప్పు ప్రశ్నాపత్రాన్ని రాస్తే ఆ పరీక్ష రద్దు అవుతుందని, కేటాయించిన పరీక్ష కేంద్రం కాకుండా ఇతర సెంటర్‌లో హాజరైతే కూడా పరీక్ష రద్దు అవుతుందని హెచ్చరించింది. అలాగే ప్రభుత్వంచే సెలవు ప్రకటించినా పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు ఉండవని బోర్డు తెలియజేసింది.

## గ్రేటర్ 66వ డివిజన్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**హసన్ పర్తి, డిసెంబర్ 9 (జై భీమ్ న్యూస్)**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి తెలంగాణ రాష్ట్రానికి స్వరాష్ట్రం లభించేందుకు కీలక పాత్ర పోషించిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కానిపర్తి కిరణ్, నాయకులు పుల్ల రవీందర్, జన్ను రవీందర్, వింజమూరు వెంకటేశ్వర్లు, వీసం సురేందర్ రెడ్డి, పెద్దమ్మ నరసింహా, రాములు, మహిళా అధ్యక్షురాలు పల్లెపూ పనుష, అలాగే బల్సుకురు శ్రీనివాస్, పోతురాజు ప్రభాకర్, తాళ్ల మధు, జన్ను రమేష్, గారిగే రాజు, కనపర్తి రాజు, దూడల ప్రకాష్, డోల్ సంపత్, ఆరెల్లి వెంకటస్వామి, వల్లాల గంగాధర్, బోడ కిషోర్, జన్ను ఆనందు, మట్టేడ సాంబయ్య, జన్ను భద్రయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు సోనియా గాంధీ పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆమె చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, పేదలకు పరిమితంగా పండ్లు పంపిణీ చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమల్లోకి

**వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరిక**
**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, 9 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ శాంతి%--%భద్రతల నిర్వహణ కోసం కీలక నిర?యాలు తీసుకుంది. ఎన్నికల సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ఓటర్లు భయభ్రాంతులు లేకుండా స్వేఛగా ఓటు వేయగల వాతావరణం నెలకొల్పేందుకు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిషేధాజ్ఞలను అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ వెల్లడించిన వివరాల ప్రకారం, డిసెంబర్ 11న వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడాన్ని బిఎన్ఎస్/సిఆర్ పీసీ 163 నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధించారు. ఈ నిషేధాజ్ఞ డిసెంబర్ 10న ఉదయం 6 గంటల నుండి డిసెంబర్ 11న రాత్రి 8 గంటల వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. ఇటువంటి నిషేధాజ్ఞలు ఎన్నికల సమయంలో గుంపులుగా చేరి ఒత్తిడి పరిస్థితులు స ృష్టించే అవకాశాలను నివారించడానికే ఉద్దేశించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. మెరుగు భద్రత కోసం పోలీసులు, ప్రత్యేక పార్టీలు, మొబైల్ టీంలు, రైడర్ టీంలు అప్రమత్తంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఏవైనా ఉద్రిక్తతలు, గొడవలు, బెదిరింపులు, అంగడిమూకల కదలికలు కనిపించిన వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని, ఎలాంటి వర్గం, పార్టీ పట్ల మొగ్గు చూపకుండా పోలీసులు నిష్పాక్షికంగా పనిచేస్తారని కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియకు ప్రజలు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు సహకరించాలని, శాంతి వాతావరణం భంగం కలిగించే చర్యల నుండి దూరంగా ఉండాలని కోరారు. అదేవిధంగా ఓటర్లు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా భద్రతతో పోలింగ్‌కు రావచ్చని కమిషనర్ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పండుగగా భావించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.




## గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భారీ అవకతవకలు

**ప్రజాస్వామ్య పారదర్శకతపై ప్రశ్నలు**
**గుర్తులను పోలిన వస్తువుల పంపిణీ, డబ్బు**
**మద్యం ప్రలోభాలు, అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం**
**అభివృద్ధి దాతలు గెలిస్తే గ్రామానికి మేలు**
**అసమర్థులు గెలిస్తే గ్రామాన్ని లూటీ చేయడం ఖాయం..**

**హన్మకొండ జిల్లా , డిసెంబర్ 9 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముందు ప్రచారం ఉద్ధ ృతంగా సాగుతున్నప్పటికీ, నిబంధనల ఉల్లంఘనలు భారీ స్థాయిలో చోటుచేసుకుంటూ ఎన్నికల వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. సర్పంచ్, వార్డ్ సభ్య అభ్యర్థులు ఇంటింటి పర్యటనలు, ర్యాలీలు నిర్వహిస్తున్న వేళలో నియమావళిని పట్టించుకునే పరిస్థితి కనబడటం లేదు. గుర్తులను పోలిన వస్తువుల పంపిణీ నుంచి డబ్బు-మద్యం ప్రలోభాల వరకూ అనేక అక్రమాలు బహిరంగంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో అనేక అభ్యర్థులు కేటాయించిన గుర్తులను ప్రచారం పేరుతో కీచైన్లు, బెల్లాలు, చిన్న గ ృహ వినియోగ వస్తువులు, స్టిక్కర్లు వంటి పలు వస్తువులను ఓటర్లకు పంచిపెడుతున్నారు. "మా గుర్తును గుర్తుంచుకోండి" అనే నినాదంతో వాటిని ఇంటింటికీ అందజేస్తూ ఓటర్ల మనసు మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ఎన్నికల నియమావళికి స్పష్టమైన విరుద్ధమని గ్రామస్థులు చెబుతున్నారు. ఫిర్యాదులు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో ఆవేదన, నిస్ప ృహ పెరుగుతోంది. ప్రచారంలో మరింత ప్రమాదకరమైన అంశం ు డబ్బు, మద్యం, కేబుల్ నెట్‌వర్క్ ఉచిత సర్వీసులు, ఇంటర్నెట్ కనెక్షన్లు వంటి ఆశాజనక ప్రలోభాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు. మద్యం షాపులు మూతపడ్డాక కూడా గ్రామాల్లోకి భారీగా మద్యం చేరడం ఎలా సాధ్యమైందన్న ప్రశ్నపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఉద్యోగులు పనిచేస్తున్నారా? పోలీసులు రాత్రంతా రోడ్డుపై కష్టపడుతుంటే ఎన్నికల అధికారులు ఎక్కడ?" అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అభ్యర్థులు డబ్బు వెదజల్లుతూ ఓట్లు కొనుగోలు చేసే పరిస్థితిపై ప్రజలు తీవ్ర నిరసన తెలుపుతున్నారు. ఇలాంటి అవకతవకలు ఉన్నప్పుడు నేడు జరిగే తొలి విడత పోలింగ్‌లో నిజాయితీ గెలుస్తుందా? లేక అబద్ధం, అక్రమాలు గెలుస్తాయా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. "అభివ ృద్ధి దాతలు గెలిస్తే గ్రామానికి మేలు - అసమర్థులు గెలిస్తే గ్రామాన్ని లూటీ చేయడం ఖాయం" అని పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక మరోవైపు గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎన్నికల అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ల పర్యటనలు తగ్గిపోవడం, క్రమబద్ధమైన తనిఖీలు జరగకపోవడం, రాత్రివేళల్లో పర్యవేక్షణ పూర్తిగా కనిపించకపోవడం వంటి కారణాలతో అవకతవకలు మరింత పెరుగుతున్నాయి. "కనురెప్పపాటు కూడా చర్యలు తీసుకోలేని అధికారులు ఇలాంటి కీలక ఎన్నికలను ఎలా నిర్వహిస్తారు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో హాసన్‌పర్తి మండలంతో పాటు మొత్తం జిల్లాలో ప్రచార ప్రక్రియను పటిష్టంగా నియంత్రించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బ ృందాల ఏర్పాటు, ఫ్లయింగ్ స్క్వాడ్ల సంఖ్య పెంపు, రాత్రి తనిఖీలను కఠినతరం చేయడం, వీడియో సర్వైలెన్స్ విస్తరణ వంటి చర్యలు తక్షణం చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో, పారదర్శకతను కాపాడడానికి అధికారులు మరింత అప్రమత్తంగా పనిచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## విధులు - బోధనా సేవలు రెండింటిలోనూ ముందంజలో మడికొండ ఎస్ఐ

**పోలీస్ అధికారి ఉపాధ్యాయుడిగా మారి పదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించిన ఘటన**



**వరంగల్, 9 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మడికొండ పోలీసులు విధి బాధ్యతలతో పాటు సామాజిక సేవలోనూ తమ పాత్రను చాటుకుంటున్నారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పెగడ రాజ్ కుమార్ గురువుగా మారి పాఠాలు బోధించిన సంఘటన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ప్రశంసలు పొందుతోంది. రోజంతా విధుల్లో బిజీగా ఉండే ఎస్ఐ రాజ్ కుమార్, విద్యార్థులతో మమేకమై వారికి సోషల్ సబ్జెక్ట్‌లోని 'ఆహార భద్రత' పాఠ్యాంశంను సులభమైన ఉదాహరణలతో వివరించారు. పిల్లలు ఆసక్తిగా విన్న విధానం చూసి ఉపాధ్యాయులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. పోలీస్ అధికారి తమతో కలిసి క్లాస్‌రూంలో ఉండి పాఠాలు చెప్పడం పిల్లలకు ప్రత్యేక అనుభూతిని కలిగించింది. విద్యార్థులతో సమయం గడిపిన ఎస్ఐ రాజ్ కుమార్, "విద్యార్థులు చదువులో ముందుకు వెళ్లాలి, సమాజం పట్ల బాధ్యతతో ఉండాలి" అని సూచించినట్లు తెలుస్తోంది. పోలీస్ సేవతో పాటు ఇలాంటి సానుకూల కార్యక్రమాల్లో పాల్గొనడం స్థానికుల అభినందనలను అందుకుంటోంది.

## మొదటి విడత మూడు మండలాల్లో ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేసాం

**హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్**






**హన్మకొండ, డిసెంబర్ 9 (జై భీమ్ న్యూస్)**

ఈ నెల 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత కోసం హనుమకొండ జిల్లా పరిధిలోని మూడు మండలాల్లోని అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన సందరరేగా, హనుమకొండ జిల్లాలో చేపట్టిన సిద్ధతలను కలెక్టర్ వివరించారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాలులో జరిగిన ఈ వీడియో కానారేన్స్‌లో జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా వివరాలు అడుగగా, కలెక్టర్ స్నేహ శబరీష్ మొదటి విడతలో ఉన్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లోని 64 గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ పూర్తయ్యిందనీ, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయిందనీ, పోలింగ్ కేంద్రాల్లో కావలసిన భౌతిక వ్యవస్థలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. బుధవారం పోలింగ్ సామగ్రి పంపిణీకి మూడు మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ %ు% రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ, పోలింగ్ నిర్వహణ పారదర్శకతను పర్యవేక్షించేందుకు మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ పూర్తయిందనీ, వారిని సమన్వయపర్చేందుకు ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని, ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఎన్నికల వ్యయ పరిశీలకులు దేవేందర్, డీఆర్డీవో మేన శ్రీను, జడ్పీ సీఈఓ రవి, ఎంసీసీ నోడల్ అధికారి ఆత్మారామ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ, డిసెంబర్ 9 (జై భీమ్ న్యూస్)**



హనుమకొండ నయింనగర్ ఇమ్మడి మనోహర్ స్వగ ృహంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. వారి ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అయ్యప్ప స్వామివారి అభిషేకాలు, హారతులు, నైవేద్య కార్యక్రమాలను ఎమ్మెల్యే గారు శ్రద్ధతో తిలకించారు. అనంతరం పండితులు వారికి ఆశీర్వచనాలు అందించడంతో పాటు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఆర్టీఏ సభ్యులు పల్లకొండ సతీష్, స్థానిక డివిజన్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, భద్రకాళి ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్వి క్యాంపులో 22 మంది పురుషులకు విజయవంతమైన వాసెక్టమీ ఆపరేషన్లు

**డాక్టర్ సాంబశివరావు ఆరంభించిన కార్యక్రమం**
**వాసెక్టమీ పూర్తిగా సురక్షితమని వైద్య అధికారులు స్పష్టం**




**వరంగల్, 9 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ ఆదేశాల మేరకు మంగళవారం గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ఎస్వి క్యాంపు నిర్వహించబడింది. పురుషులకు చేసే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స వాసెక్టమీ కోసం మొత్తం 22 మంది ముందుగా పేరు నమోదు చేసుకున్నారు. డాక్టర్ క ృషా?రావు ఆధ్వర్యంలో వీరికి విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ వాసెక్టమీ పూర్తిగా సురక్షితమైనది, సాధారణమైనది, ఎలాంటి కోతలు లేదా కుట్టులు లేని పద్ధతిలో కేవలం రెండు నిమిషాల్లో పూర్తయ్యే ఆపరేషన్ అని పేర్కొన్నారు. ఈ శస్త్ర చికిత్స చేయించుకున్న పురుషులకు ఎలాంటి వైకల్యం రాదని, వారు అత్యంత సాధారణ జీవితాన్ని ఇదేవిధంగా కొనసాగించగలరని స్పష్టం చేశారు. గతంలో అనేక మంది పురుషులు స్వఛరేదంగా ముందుకు వచ్చి వాసెక్టమీ చేయించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చిరకాలంగా ఆరోగ్యంగా జీవిస్తున్నారని తెలిపారు. కుటుంబ నియంత్రణలో మహిళలు మాత్రమే కాదు, పురుషులు కూడా బాధ్యత పంచుకోవాలని, వాసెక్టమీ చేయించుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ %వ%కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ సామగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు




**హన్మకొండ, 9 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాల్లో ఈ నెల 11న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండల కేంద్రాలలో బుధవారం పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను మంగళవారం ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సంబంధిత మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ లో, కమలాపూర్ లోని మోడల్ స్కూల్ లో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామగ్రిని అందజేసేందుకు టెంట్లు వేసి కౌంటర్లు, ఫర్నిచర్, తాగునీరు, భోజన వసతిని కల్పించేందుకు, తదితర ఏర్పాట్లను ఎంపీడీవోలు వీరేశం, విజయ్ కుమార్, బాబు, ఇతర అధికారులు పూర్తి చేశారు.

## ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ఎల్లుండి ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ మొదటి విడతలో 189 మండలాలు, 4,235 గ్రామ పంచాయతీలు ఓటు హక్కు వినియోగించుకోనున్న 56 లక్షల 19వేల 430 మంది ఓటర్లు అందులో 27 లక్షల 41 వేల 70 పురుష ఓటర్లు 28 లక్షల 78 వేల 159 మంది మహిళా ఓటర్లు.. 201 ఇతర ఓటర్లు మొదటి విడతలో 37వేల 562 పోలింగ్ కేంద్రాలు అదే రోజు మధ్యాహ్నం కౌంటింగ్, అనంతరం ఫలితాలు ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి సాయింత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు బంద్ మొదటి విడతలో 395 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం.

## గర్భిణులు కాఫీ తాగొచ్చా?




గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?



ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిపుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు



చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది



మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది.

మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

## పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు



మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

## పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్లు తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



## జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.




జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



## కాలేజీ రోజుల్లో లెక్చరర్ తో ప్రేమలో పడ్డాను: హీరోయిన్ రాశీ సింగ్

యంగ్ హీరోయిన్ రాశీ సింగ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టారు. కాలేజీ రోజుల్లో తన లెక్చరర్‌తోనే ప్రేమలో పడ్డానని, ఆయనే తన ఫస్ట్ క్రష్ అని ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాశీ సింగ్ మాట్లాడుతూ, "కాలేజీలో మా లెక్చరర్‌తో ప్రేమలో పడ్డాను. ఆయన చూడటానికి చాలా యంగ్‌గా, అందంగా ఉండేవారు. చదువులో నాకు ఎంతో సహాయం చేసేవారు. వైవా సమయంలో నన్ను ప్రశ్నలు అడిగేవాడు కాదు. రూమ్‌లో సరదాగా కబుర్లు చెప్పుకునేవాళ్లం. ఆయనే నా ఫస్ట్ లవ్. అయితే మా ప్రేమలో మేం ఎప్పుడూ హద్దులు దాటలేదు" అని తెలిపారు. ప్రస్తుతం ఆ లెక్చరర్‌కు వివాహం జరిగిందని, అయినా ఇప్పటికీ తనను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతున్నారని ఆమె చెప్పుకొచ్చారు. తన ప్రేమ విషయంపై రాశీ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆది సాయికుమార్ హీరోగా 2021లో వచ్చిన 'శశి' చిత్రంతో రాశీ సింగ్ హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'భూతద్ధం భాస్కర్ నారాయణ', 'ప్రేమ్ కుమార్', 'ప్రసన్న వదనం' వంటి చిత్రాల్లో నటించి తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.


## ప్రభాస్ పర్యటన వేళ జపాన్ లో భూకంపం..



టాలీవుడ్ ప్రముఖ నటుడు, డార్లింగ్ ప్రభాస్ జపాన్ లో పర్యటిస్తున్నారు. ఈ నెల 12న 'బాహుబలి: ది ఎపిక్' జపాన్ లో విడుదల కానుంది. సినిమా ప్రచారం కోసం జపాన్ వెళ్లిన ప్రభాస్.. అక్కడి అభిమానులతో కలిసి సందడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జపాన్ లో పెను భూకంపం సంభవించిందనే వార్తలతో ప్రభాస్ అభిమానుల్లో ఆందోళన నెలకొంది. తమ హీరో ఎలా ఉన్నారోనని ఆందోళన చెందుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఓ అభిమాని డైరెక్టర్ మారుతిని ట్యాగ్ చేస్తూ 'జపాన్‌లో భూకంపం వచ్చింది. సునామీ హెచ్చరికలు జారీ చేశారు. మా హీరో ఎక్కడ, ఎలా ఉన్నాడు?' అని ప్రశ్నించాడు. దీనికి మారుతి స్పందిస్తూ.. 'ప్రభాస్‌తో ఇప్పుడే మాట్లాడాను. ఆయన క్షేమంగా ఉన్నారు. ఆందోళన చెందకండి' అని జవాబిచ్చారు. డైరెక్టర్ మారుతి జవాబుతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రపంచాన్ని చుట్టేయండి: సూర్తిదాయక సందేశంతో రష్మిక కొత్త ఫొటోలు

ప్రముఖ నటి రష్మిక మందన్న తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులకు తన తాజా ట్రిప్ విశేషాలను పంచుకున్నారు. అందమైన ఫోటోలతో పాటు జీవితంపై సూర్తిదాయకమైన సందేశాన్ని కూడా పోస్ట్ చేశారు. తెల్లటి దుస్తులు ధరించి, తలలో తెల్లటి పువ్వు పెట్టుకున్న ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ రాశారు. "ప్రపంచాన్ని చుట్టేయండి. అన్వేషించండి. తప్పులు చేయండి, మిమ్మల్ని మీరు క్షమించుకోండి. ప్రేమించండి. బిగ్గరగా నవ్వండి. సంతోషంగా జీవించండి. మీ జీవితాన్ని, ఇతరులను, మిమ్మల్ని మీరు గౌరవించుకోండి. దయతో ఉండండి" అంటూ తన ఫ్యాన్స్‌కు సూర్తినిచ్చారు.





# నివేదా పేతురాజ్ పెళ్లి రద్దు?

**ఎంగేజ్‌మెంట్ ఫొటోలు తొలగించడంతో ఊహాగానాలు!**
**మలయాళీ వ్యాపారవేత్త రాజ్ హిత్ ఇబ్రాన్‌తో నివేదా పేతురాజ్ నిశ్చితార్థం**
**ఎంగేజ్‌మెంట్ ఫొటోలు తొలగించిన నివేదా, ఇబ్రాన్**
**ఇంకా అధికారికంగా స్పందించని నివేదా**

సినీ నటి నివేదా పేతురాజ్ వివాహంపై సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఆమె నిశ్చితార్థం రద్దయిందని తెలుస్తోంది. ఈ ఏడాది ఆగస్టులో దుబాయ్‌కి చెందిన మలయాళీ వ్యాపారవేత్త రాజ్ హిత్ ఇబ్రాన్‌తో ఆమె నిశ్చితార్థం జరిగింది. ఈ విషయాన్ని ముందుగా గోప్యంగా ఉంచి, ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. అయితే, తాజాగా నివేదా, రాజ్ హిత్ ఇద్దరూ తమ సోషల్ మీడియా ఖాతాల నుంచి ఎంగేజ్‌మెంట్ ఫోటోలను తొలగించడంతో వీరి పెళ్లి రద్దయిందనే ఊహాగానాలు బలపడ్డాయి. తెలుగులో రెండేళ్ల క్రితం 'దాస్ కా ధమ్కీ', 'బూ' వంటి చిత్రాలతో పాటు 'పరువు' అనే వెబ్ సిరీస్‌లో నటించిన నివేదా, గత కొంతకాలంగా నటనకు దూరంగా ఉంటున్నారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టేందుకే ఆమె సినిమాలకు విరామం ఇచ్చారని భావించారు. ఆగస్టులో నిశ్చితార్థం జరగడంతో ఈ ఏడాది చివర్లో పెళ్లి ఉంటుందని ప్రచారం జరిగింది. అయితే, ఉన్నట్టుండి ఇద్దరూ తమ ఫొటోలను డిలీట్ చేయడంతో వారి మధ్య బ్రేకప్ జరిగిందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై నివేదా పేతురాజ్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు, రాజ్ హిత్ ఇబ్రాన్‌కు ఓ బిగ్‌బాస్ కంటెస్టెంట్‌తో నిశ్చితార్థం జరిగిందనే మరో వార్త కూడా ప్రచారంలో ఉంది. ఈ ఊహాగానాలపై స్పష్టత రావాలంటే నివేదా స్పందించే వరకు వేచి చూడాలి.